క్లుప్తంగా

సెబ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

ఆళ్లగడ్డ: స్థానిక సెబ్ స్టేషన్‌ను డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. సెబ్ సీఐ చంద్రమణి, సిబ్బంది ఉన్నారు.

నంద్యాలలో..

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీస్‌స్టేషన్‌ను అనంతపురం జిల్లా సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. అక్రమ మద్యం కేసులో నమోదు చేసిన కేసుల వివరాలను జిల్లా సెబ్ సూపరింటెండెంట్ మధుమోహన్‌రావు, సీఐ విశ్వనాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాల వివరాలతో పాటు వేలం వేసే వాహనాల జాబితాను పరిశీలించారు.

ఘనంగా మేడే వేడుకలు



న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న శంకర్

నంద్యాల(న్యూటౌన్)/ గోస్పాడు/నంద్యాల (వ్యవసాయం): మేడే వేడుకలను పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎల్ఐసీ, తదితర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ స్థానిక కార్యాలయంలో జిల్లా చైర్మన్ డాక్టర్ రవికృష్ణ ఆధ్వర్యంలో మల్లికార్జున, కుమార్ అనే కార్మికులను సత్కరించారు. మండల కేంద్రం గోస్పాడులో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు నిర్మలమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణకుమారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నంద్యాల(వ్యవసాయం): ఉమ్మడి కర్నూలు జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో 2023–24 సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పద్మశాలీయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని, దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షుడు భీమునిపల్లి వెంకటసుబ్బయ్య బుధవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 26న స్థానిక భద్రావతి భావనారుషి కల్యాణ మండపంలో పురస్కారాలు అందజేస్తామని చెప్పారు. వివరాలకు సెల్ : 9908541124, 9701232676 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా

నంద్యాల(అర్బన్): మండలంలోని పుసులూరు, చాబోలు గ్రామాలకు చెందిన 9 మంది వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి నరేంద్రకు అందజేశారు. వలంటీర్లు ప్రవీణ్‌కుమార్, మహేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు రాజీనామాలు సమర్పించామని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

జగన్‌పై చంద్రబాబు బురదజల్లే ప్రయత్నం



గొట్లూరులో ఓటు అభ్యర్థిస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

చాగలమర్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఏదో ఒక విధంగా బురజల్లే ప్రయత్నం చేస్తున్నారని జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గొట్లూరు, రాజోలి గ్రామాల్లో తమ సోదరీమణులు హేమమ్మ, ప్రమీలమ్మ, అన్నపురెడ్డి జగదీశ్వరరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగుల మాట్లాడుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, దస్తగిరి, జి.గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీలత, గోవిందయ్య, ఎంపీటీసీ లక్ష్మీరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహమ్మద్ సోహెల్, స్వామిరెడ్డి, దస్తగిరిరెడ్డి, మల్లారెడ్డి, బాబు, రవి, శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోను నమ్మని బీజేపీ



14వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి



15వ వార్డులో ఎమ్మెల్యే శిల్పారవికి ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

బొమ్మలసత్రం: చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోను తనతోనే ఉండే బీజేపీ నమ్మడం లేదని, అందుకనే ఆ పార్టీ అధినాయకుల ఫొటోలు ముద్రించొద్దని చెప్పారంటే బాబు చిత్తశుద్ధి ఏపాటిదో ప్రజలు అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ ఆళ్లగడ్డ విమలమ్మ, వార్డు ఇన్‌చార్జ్ సోమశేఖర్‌రెడ్డి, 15వ వార్డులో కౌన్సిలర్ అనూష, వార్డు ఇన్‌చార్జ్ సాయిరాంరెడ్డి, లీగల్‌సెల్ ప్రెసిడెండ్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 14వ వార్డులో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణానికి రూ.2.55 కోట్లు ఖర్చు చేశామని, సంక్షేమ పథకాల ద్వారా కాలనీవాసులకు రూ. 22.39 కోట్లు అందజేశామన్నారు. 15వ వార్డులో రూ.1.25 కోట్లతో ఫైర్ స్టేషన్ నిర్మాణం, బాలికల జూనియర్ కళాశాల నూతన భవనానికి రూ.3 కోట్లు,సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణానికి రూ. 86.50 లక్షలు, మంచినీటికి రూ. 11.70 లక్షలు, నాడు నేడు ద్వారా రూ.25 లక్షలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, పథకాల ద్వారా రూ. 16.92 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, నాయకులు పోచా జనార్ధనరెడ్డి, డాక్టర్ రాకేష్‌రెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, డాక్టర్ నౌమన్, 14వ వార్డు నాయకులు నూర్‌బాషా, రామసుబ్బయ్య, ప్రసాద్, మల్లికార్జున, చిక్రియా, శంకర్ గౌడ్, జాకీర్ , వలి, మౌలాలి, రామాంజనేయులు, శ్రీను, శంకర్, ఎల్లప్ప, ఫాతిమా, పుష్పమ్మ, నాగభూషన్‌రెడ్డి, మజీద్, ఇమాం, మాబాషా దారాజుల్లా, 15వ వార్డు నాయకులు సురేష్‌పాల్, మోహన్, లింగప్రసాద్, శ్రీను, జమాల్, సంపత్, షాకీర్, రాజ్యలక్ష్మి, సలామ్, శ్రీరాములు, ప్రవీణ్, యువరాజు పాల్గొన్నారు.

గోస్పాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు లబ్ధి చేకూర్చారని, మంచి చేస్తున్న ఆయనను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకుందామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి మండలంలోని సాంబవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల మాటలకు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించేందుకు మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ జూపల్లె రాకేష్‌రెడ్డి, సర్పంచ్ ఐజయ్య, ఎంపీటీసీ భారతి, బోరెడ్డి గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జూపల్లె ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గోవిందు, వెంకటేశ్వరరెడ్డి, వాసు, శ్రీనివాసరావు, చిన్నరాజన్న, జమాలయ్య పాల్గొన్నారు.



సాంబవరంలో ప్రచారం చేస్తున్న శిల్పా రవి, పీపీ నాగిరెడ్డి

బొమ్మలసత్రం: జగనన్న పాలనలో అర్హులందరికీ పథకాలు అందజేశారని, అందరికీ మేలు చేస్తున్న జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని నాగినిరెడ్డి, శిల్పారెడ్డి కోరారు. పట్టణంలోని 12వ వార్డు ఇన్‌చార్జ్ కైప గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, సుబ్బరామయ్య, బైసాని రమేష్, ఖాజా, సురేష్, నాగేశ్వరరావు, అహ్మద్ హుసేన్, శ్రీదేవి, కృష్ణారెడ్డి, సుధా, మోహన్‌రెడ్డి, సహదేవుడు, అక్బర్, రవి, అచారి, ప్రతాప్‌రెడ్డి, హాజిల్, ముస్తఫా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

బొమ్మలసత్రం: పట్టణంలోని 8వ వార్డు ఉప్పరిపేటకు చెందిన టీడీపీ నాయకులు కళ్యాణ్, ఇమ్రాన్, మాబాషా, చక్రి, రాజు, ఇజాజ్, అఫ్రిద్, ఆకాష్, నాయుడు, నాగార్జున, చిన్న, అల్తాఫ్, జాకీర్, సాయి, ఉదయ్, దస్తగిరి, రాము, భాస్కర్, శ్రీనుతో పాటు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు రియాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా.. వారికి శిల్పా మోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన 8వ వార్డు టీడీపీ నాయకులు

నంద్యాల(అర్బన్): సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని శిల్పా రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు శివారెడ్డి, శీలం శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వనికినిదిన్నెలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి కొత్తగా వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు గంగుల బిజేంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీగా పోచా బ్రహ్మానందారెడ్డి గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని గ్రామస్తులను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాయక్ వసీం, సర్పంచు తలారి రామలక్ష్మమ్మ, నాయకులు శరభయ్య, చిన్నశరభయ్య, మయన్న, రాంపుల్లయ్య, చాకలి మద్దిలేటి, వెంకటరాయుడు, పెద్దయ్య, రామసుబ్బయ్య, మహమ్మద్ షఫీ, మహబూబ్‌బాషా, బుజ్జి మాసుం, రాజారెడ్డి, రఘునాథరెడ్డి, మందాల శివారెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే బిజేంద్రా రెడ్డి సతీమణి గంగుల సారికా రెడ్డి వెంకటాపురంలో బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరారు. సర్పంచు కందుల మల్లేశ్వరి, ఉప సర్పంచు రమణారెడ్డి, నాయకులు ప్రసాదరెడ్డి, తిరుపతిరెడ్డి, పెద్ద వెలుగొండయ్య, లక్ష్మీరెడ్డి, నారాయణరెడ్డి, పెద్ద కొండయ్య పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న గంగుల అవంతిక

ఆళ్లగడ్డ: ఎన్నికల్లో ఓటుతో చంద్రబాబునాయుడుకు బుద్ధి చెప్పాలని గంగుల అవంతికా రెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రూరల్ మండలం చింతకొమ్మదిన్నెలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి ఉన్నారు.

ఉయ్యాలవాడ: ఐదేళ్లుగా అభివృద్ధి సంక్షేమమే అజెండాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని, అవన్నీ కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ నాయకుడు సిద్ధార్థరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని నర్సిపల్లె, హరివరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచ్‌లు పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నడిపెన్న, ఉప సర్పంచ్ ఎర్రి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు పెద్ద పేరయ్య, గగ్గెర వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో అధ్యక్షుడు పల్లె మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటిరెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, ముసాని శివానందరెడ్డి, పల్లె వెంకటశివారెడ్డి, ఖాతా దస్తగిరిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎర్రి వెంకటస్వామిరెడ్డి, తరిగోపుల రఘునాథరెడ్డి, లాలమ్మగారి హుసేని పాల్గొన్నారు.

➡ అందరికీ మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి, గంగుల ప్రసన్నలక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని కాకరవాడ, హరివరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరుణమ్మ, నారాయణమ్మ, సావిత్రి, హరిత, దుత్తల మీనాక్షి, పోచా రాదమ్మ, బుడ్డా పద్మావతమ్మ, గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసే, రామమోహన్, దండే పార్థసారథిరెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



నర్సిపల్లెలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న సిద్ధార్థరెడ్డి



కాకరవాడలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ



అన్నా.. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి.. ఓటరును కోరుతున్న శిల్పా రెడ్డి, నాగినిరెడ్డి



వనికినిదిన్నెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి



అక్కా.. నా భర్తను గెలిపించండి.. వెంకటాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న గంగుల సారికారెడ్డి

పింఛన్..వృద్ధుల్లో టెన్షన్



ఎల్లావత్తుల సచివాలయంలో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారు

రుద్రవరం: మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం మొదలైంది. అయితే లబ్ధిదారుల్లో టెన్షన్ నెలకొంది. మండలంలో మొత్తం 6,442 మంది పింఛన్‌దారులు ఉండగా వారిలో 1,552 మందికి ఇళ్ల వద్దకే వెళ్లి సొమ్ము అందజేయాలని గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో సిబ్బంది కార్యాలయం వద్దకు వచ్చిన వారికి, ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేపట్టారు. మిగిలిన వారికి ఆధార్ అనుసంధానమైన బ్యాంకులు, పోస్టాఫీసు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. బ్యాంకు ఖాతాల్లో జమ అయిన విషయం తెలుసుకున్న పింఛన్‌దారులు సొమ్ము కోసం బ్యాంకుల వద్దకు వెళ్లి తలుపులు మూసి ఉండటంతో వెనక్కు వెళ్లారు.

గోస్పాడు: మండలంలో పింఛన్ల పంపిణీ బుధవారం ప్రారంభమైందని ఎంపీడీఓ నాగఅనసూయ తెలిపారు. మండలంలో 5,576 మంది లబ్ధిదారులు ఉండగా 1,326 మందికి ఇంటింటికీ తిరిగి అందజేస్తామన్నారు. మిగిలిన వారందరికీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమైందని చెప్పారు.

దొర్నిపాడు: టీడీపీ చేసిన నిర్వాకం వల్ల పింఛన్‌దారులకు మే నెలలో కూడా కష్టాలు తప్పలేదు. వలంటీర్లు పింఛన్ సొమ్ము పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేడయంతో కమిషన్ వలంటీర్లను ఆ విధులకు దూరంగా ఉంచింది. ఈ నెలలో బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని చెప్పడంతో మండుటెండల్లో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 3,678 పింఛన్లు ఉండగా 917 మందికి ఇంటికి వెళ్లి ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు.

నంద్యాల(సిటీ): ఈనెల పింఛన్లు బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తామనడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. బ్యాంకు ఖాతాల్లో సరైన సొమ్ము నిల్వ ఉంచని వారు, ఖాతాలు హోల్డ్ చేయబడిన వారు, ఖాతాలను పూర్తిగా మర్చిపోయిన వారికి కనీస ఆర్థిక అవసరాలు తీర్చుకోవాలంటే మరిన్ని పరిపాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 42 సచివాలయాల పరిధిలో 19,003 మంది పింఛన్లను పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులలో 25శాతం అంటే.. 4,751 మంది దివ్యాంగులకు, వృద్ధులు, నడవలేని వారికి సచివాలయ సిబ్బంది రూ.1,43,38,875 ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ ఇవ్వనున్నారు.

బ్యాంకు ఖాతాలు లేని మాలాంటి వారి పరిస్థితి ఏంటి



వెంకటేశ్వర్లు

గతంలో ఒకటవ తేదీన పింఛన్ మా దగ్గరకు వచ్చి ఇచ్చేవారు. పోయిన నెల సచివాలయంలో ఇచ్చారు. ఈ నెల కూడా ఇస్తారని నడిగడ్డ సచివాయానికి వెళ్లాను. బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని అక్కడి సిబ్బంది తెలిపారు. నేను గత కొన్నేళ్లుగా బస్టాండ్ వద్ద ఉన్న అనాథ ఆశ్రమంలో ఉంటున్నాను. నాకు బ్యాంకు ఖాతా ఉందో లేదో తెలియదు. మా లాంటి వారు బ్యాంకులో జమైన సొమ్మును అంత సులువుగా తీసుకోలేం. గతంలో మాదిరిగానే అందజేస్తే బాగుంటుంది.

\- వెంకటేశ్వర్లు, నంద్యాల

దబ్బ్యా గోవిందిన్నెలో స్టాండ్ పట్టుకొని నడుస్తున్న కరీంబీకి వృద్ధాప్య పింఛన్ వస్తుంది. గత నెలలో సచివాలయం వద్ద ఇవ్వడంతో నానాపాట్లు పడి సొమ్ము తెచ్చుకుంది. ప్రస్తుతం అకౌంట్‌లో పడిందా లేకా ఇంటికే తెచ్చి ఇస్తారా అని ఆందోళన చెందుతోంది. మొత్తానికి అకౌంట్‌లో జమైందని సచివాలయ ఉద్యోగులు తెలియజేయడంతో బ్యాంక్‌కు వెళ్లి తెచ్చుకోవడానికి ఇంకెన్ని అవస్థలు పడాలో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.



\- కరీంబీ, దబ్బ్యా గోవిందిన్నె



కోటకొండ రోడ్‌షోలో ఫ్యాన్ గుర్తు చూపుతున్న గంగుల బిజేంద్రారెడ్డి

పచ్చి అబద్ధాలకోరు టీడీపీ.. నమ్మొద్దు

- మేలు చేసిన జగనన్నకే మళ్లీ అధికారం ఇద్దాం
- ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం
- సంక్షేమ పథకాలతో అభివృద్ధి వైపు నడుద్దాం
- రోడ్‌షోలో గంగుల బిజేంద్రారెడ్డి

రుద్రవరం: టీడీపీ పచ్చి అబద్ధాలకోరు.. ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు.. మేలు చేసిన జగనన్నకే మళ్లీ అధికారం ఇద్దాం.. ఈ ఎన్నికల్లో ఫ్యానుగుర్తుకు ఓటు వేసి రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి వైపు అడుగులు వేద్దామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని కే.కొత్తూరు,కోటకొండ,బీరవోలు,ఎల్లావత్తుల,శ్రీరంగాపురం,డీ.కొట్టాల, చిన్నకంబలూరు గ్రామాల్లో బుధవారం పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు గజ మాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. గంగుల మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల అభివృద్ధి, సంక్షేమంపైనే జగనన్న దృష్టి సారించారన్నారు. సచివాలయ వ్యవస్థతో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల్లోనే ఉండి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారని చెప్పారు. గెలిచిన తరువాత తాము ఏ ఒక్కరోజూ ప్రజలకు దూరంగా ఉండలేదని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి చేశామని తెలిపారు. కేవలం ఎన్నికల వచ్చినప్పుడు మాత్రమే మీ వద్దకు వచ్చే వారు కావాలా? నిత్యం మీ మధ్యనే ఉండేవారు కావాలో తేల్చుకోవాలని ప్రజలను కోరారు. ఆస్తులు లాక్కునేవారు కావాలా, అండగా నిలిచేవారు అవసరమో గుర్తించాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచాను మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, సర్పంచులు దేగాని వెంకటేష్, అంగా ఏలిషా, నరసింహారెడ్డి,తలారీ చెన్నప్ప పాల్గొన్నారు.



కోటకొండలో ఎండ ఉన్నప్పటికీ రోడ్‌షోకు హాజరైన జనం

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులు

రుద్రవరం: మండలంలోని కొండమాయపల్లెకు చెందిన దూదేకుల వీరేష్, బద్రి వెంకటేశ్వర్లుతో పాటు మరి కొందరు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వారు డీ.కొట్టాలలో రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని కలిసి ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.

శిరివెళ్ల: కామినేనిపల్లెలో బుధవారం జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకరరెడ్డి సమక్షంలో 54 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచు లక్కా దేవరాజు వర్గీయులు లక్కా కనకరాజు, బాబు, దాసరి రామసుబ్బయ్య, శేఖర్, సుమిత్ర, లక్కా శివ, శ్రీనివాసులు, చెన్నయ్య, రమేష్, ఈశ్వర్, సత్యం, ప్రసాదు, జయరాజ్ పార్టీలో చేరారు.



పార్టీలో చేరిన మిట్నాల టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల మండలం మిట్నాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నందిరెడ్డి, మధుసుదన్‌రెడ్డితో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో, శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరాయి.

మైనారిటీలకు రిజర్వేషన్ వైఎస్సార్ చలువే

బొమ్మలసత్రం: మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత వైఎస్సార్‌దేనని ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, కౌన్సిలర్ నాగిని రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డు నడిగడ్డ వీధిలో కౌన్సిలర్ సమ్మద్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇసాక్‌బాషా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ముస్లిం, మైనార్టీల అభ్యున్నతి కృషి చేస్తుందన్నారు. అలాగే పేదల సంక్షేమానికి కృషి చేసిందని, అలాంటి ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని ఇందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. బాచం హరిత, అన్వర్, జాకీర్, జైలాన్, ఫిరోజ్, ఖాజా, రమణ పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, నాగిని రెడ్డి

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి!

రుద్రవరం: ఓ గ్రామ పంచాయతీలో ఏమి అభివృద్ధి జరిగిందో తెలుసుకోకుండానే ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడితే ఎలా? ఏదైనా క్షేత్రస్థాయిలో తిరిగి తెలుసుకొని మాట్లాడాలని మండలంలోని కోటకొండ గ్రామ సర్పంచ్ దేగాని వెంకటేష్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియకు సూచించారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ.. గతనెల 23న అఖిలప్రియ తమ గ్రామంలో పర్యటించిన సమయంలో గ్రామంలో ఎలాంటి పనులు చేయలేదని, కనీసం రోడ్లు కూడా వేయలేదనడం అబద్ధమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక..రూ.80 లక్షలు వెచ్చించి అంతర్గత సీసీ రోడ్లు, రూ.6 లక్షలతో గ్రావెల్ రోడ్లు వేశామన్నారు. అలాగే 250 ఇళ్లకు ఉచితంగా కుళాయిలు వేయించామని, కోట్లాది రూపాయలతో గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం,హెల్త్ సెంటర్, పాఠశాల అభివృద్ధి తదితర పనులు చేశామని, కావాలంటే వచ్చి పరిశీలించుకోవచ్చని చెప్పారు.



కోటకొండ రోడ్‌షోలో మాట్లాడుతున్న సర్పంచు దేగాని వెంకటేష్

సౌకర్యాలు కల్పించాలి

నంద్యాల(న్యూటౌన్): పెరుగుతున్న ఎండల దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏఓ వెంకటనారాయణకు ఎస్టీయూ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మౌలాలి, ప్రధాన కార్యదర్శి అజామ్‌బేగ్, గోపాలకృష్ణ మాట్లాడుతూ పోలింగ్ సెంటర్‌కు సామగ్రి చేర్చడంలో పోలింగ్ అధికారులు బాధ్యతలు ఇవ్వాలని కోరారు.